



ఆదిలాబాద్-మంచిర్యాల




నేటి దినపత్రిక

# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం, 05 జనవరి 2024 8 పేజీలు


# నిత్యావసరాల ధరలు పైపైకి



- ★ గుడ్లు,కూరగాయలు, బియ్యం,పప్పు దినుసులు, అన్ని పిరామయే
- ★ ఆశ,నిరాశల మధ్య సామాన్యుడి బతుకు
- ★ ధరలు నియంత్రించాలని కోరుతున్న జనం

**ఆదిలాబాద్ జనవరి 04 సూర్య మేజర్ న్యూస్,**

పెరిగిన ధరలతో ఇబ్బందుల్లో మధ్య తరగతి ఆశ, నిరాశల మధ్య సామాన్యుడు 2023సంవత్సరాన్ని వెళ్లదీశాడు. పెరిగిన నిత్యావసరాల ధరలతో మధ్య తరగతి,ఉపాధి అవకాశాలు దొరక్క నిరుద్యోగులు, మూడు రెట్లు పెరిగిన రియల్ ధరలతో... విక్రయాలు మందగించి వ్యాపారులు, నీరందక యాసంగి సీజన్లో ఆయకట్టు రైతులు నిరాశలో ఉన్నారు. అన్నివర్గాలు ఈ సంవత్సరాన్ని ఒడిదుడుకుల మధ్య కొనసాగించాల్సి వచ్చింది.ఇదిలా ఉండగా కరోనా తగ్గినా,కొత్తవేరియంట్స్ భయం ప్రజలను వెంటాడింది. 2024 సంవత్సరంలోనైనా నిత్యావసరాల ధరలు తగ్గించి, జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని సగటు మధ్య తరగతి ప్రజలుకోరుతున్నారు.


తరువాయి 2లో


# ఆదిలాబాద్ లో బీఆర్ఎస్ కు బిగ్ షాక్

**ఆదిలాబాద్ జనవరి 04 సూర్య మేజర్ న్యూస్,**

ఆదిలాబాద్లో బీఆర్ఎస్కు బిగ్ షాక్ తగిలింది.పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ జిల్లాలో రాజకీయం వేడెక్కుతోంది.స్థానిక బీఆర్ఎస్కు ఊహించని స్ట్రోక్ ఇస్తున్నారు. ఆ పార్టీకి చెందిన కీలక నేతలు శాసనసభ ఎన్నికలకు ముందే కంది శ్రీనివాస రెడ్డికి మద్దతుగా కొందరు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పార్టీలో చేరగా ఇటీవలే మరికొందరు చేరారు. జిల్లా ఇంఛార్జి మంత్రిగా,ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిగా మంత్రి సీతక్క బాధ్యతలు చేపట్టిన నాటి నుండి బీఆర్ఎస్ వికెట్లు ఒక్కొక్కటిగా పడుతున్నాయి.ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానాన్ని హస్తగతం చేసుకునేలా ఆమె వేస్తున్న ఎత్తులకు జిల్లాలో బీఆర్ఎస్ చిత్తువుతోంది.సీతక్క, కాంగ్రెస్ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డిల జాయింట్ ఆపరేషన్తో జిల్లాకు చెందిన పలువురు కీలక నేతలు బీఆర్ఎస్ గుడ్ బై చెప్పి కాంగ్రెస్ గూటికి చేరారు.ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కీలక నేతలు డిసిసిబి ఛైర్మన్ అడ్డి భోజారెడ్డి,జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతి,జైనథ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి,పూసాయి సర్పంచ్ అల్లూరి పోతారెడ్డి,గడ్డం జగదీష్ రెడ్డిజైనథ్, గడ్డం పోతారెడ్డి, ఆనందపూర్,



ఎల్టిభోజరెడ్డి, రాంపూర్,పొన్నారికిచెందిన కృష్ణారెడ్డి,సి.లింగారెడ్డితో పాటు మరికొందరు జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క సమక్షంలో హైదర్ గూడ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్లో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ,బోథ్ అసెంబ్లీ నియోజక వర్గ ఇంఛార్జిలు కంది శ్రీనివాస రెడ్డి ,ఆడె గజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# జన్ మన్ పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి కృషి

## జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 4 జనవరి సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా పి.టి.జి గిరిజనుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ పవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణులతో కలిసి తహసిల్దార్లు, వైద్య ఆరోగ్యశాఖ, బ్యాంకింగ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద ఆదివాసి పి టి జి గిరిజనుల అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి జన్ మన్ పథకం విజయవంతం చేయడం కోసం సంబంధిత 10 శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పి టి జి గిరిజన కుటుంబంలో అందరికీ ఆధార్ కార్డులు, పక్కా ఇండ్లు, ప్రతి ఇంటికి నల్లా, విద్యుత్ కనెక్షన్లు, ప్రతి గిరిజన గ్రామానికి రహదారి సౌకర్యం, విద్య శిక్షణకై వసతి గృహాలతో పాటు సుదూర మారుమూల ప్రాంతాలకు సంచార వైద్య సదుపాయం,అందరికీ పోషకాహారం ఇతర అన్ని సౌకర్యాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజనులకు ఉన్నత జీవన సౌకర్యం, ప్రతి గ్రామానికి ఫోను సౌకర్యం కల్పించాలని,మల్టీపర్పస్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, భారత గిరిజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జన్ మన్ పథకం నిర్వహణ కొరకు సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





సూర్య
శుక్రవారం,05 జనవరి 2024

# నిత్యావసరాల ధరలు పై పై కి

- ☆ గుడ్లు,కూరగాయలు, బియ్యం,పప్పు దినుసులు, అన్ని పిరామయే
- ☆ ఆశ,నిరాశల మధ్య సామాన్యుడి బతుకు
- ☆ ధరలు నియంత్రించాలని కోరుతున్న జనం



మొదటి పేజీ తరువాయి...

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది చివరి నాటికి నిత్యావసరాల ధరలు అమాంతం పెరిగాయి. దీంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు అరకొర వస్తువులతోనే నెట్టుకురావాల్సి వచ్చింది. ప్రతీ నిత్యావసర వస్తువుల ధరలు 20శాతం మేర పెరిగాయి, రైతులపై ఎరువుల ధరల భారం సాగు ఖర్చులు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఎరువులు, పురుగు మం దుల ధరలు భారంగా మారాయి. పంట దిగుబడికి అవసరమైన యూరియా 45కిలోల బస్తా రూ.266, డీఏపీ 50కిలోల బస్తా రూ.1,350 ఉంది.ఏపీపై రూ.500, యూ రియాపై రూ. 100 ధర తగ్గించాలని రైతులు కోరుతున్నారు. అదేవిధంగా పైరుకు పిచికారీ చేసే మందుల ధరలూ అధికంగానే ఉన్నాయి. పెట్టుబడులు అధి కంగా కావడంతో చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయం చేసేందుకు ఇష్టపడటం లేదు.
కొత్త ఏడాదిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువులు ధరలు తగ్గించి, వ్యవసాయరంగానికి చేయూత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

**ధరలు ఇలా..**

**క్వింటాలు - గతేడాది - ప్రస్తుతం**
**బిపిటి కొత్తవి - 4,000 - 4,600**
**బిపిటి పాతవి - 4,600 - 5,200**
**జైశ్రీరామ్ కొత్తవి - 4,400 - 4,800**
**జైశ్రీరామ్ పాతవి - 5,600 - 6,800**
**హెచ్ఎంటి - 4,600-5,600**
**బాస్మతి 9.000 వంతున ధరలు పలుకుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.**

## పెరిగిన కల్తీ విక్రయాలు

ప్రతీ రంగంలో విక్రయాలు అంతంత మాత్రంగా ఉండటంతో కల్తీ వ్యాపారం పెరిగింది. ఫలితంగా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు.కల్తీ వస్తువులు తీసుకోవడంతో ప్రతి ఒక్కరూ గ్యాస్ సమస్యను ఎదుర్కొంటున్నట్టు చెబుతున్నారు. నూతన సంవత్సరంలోనైనా ప్రభుత్వం కల్తీ విక్రయాలకు చెక్ పెట్టాలని, ప్రజల ఆరోగ్యాలను మెరుగుపర్చాలని సూచిస్తున్నారు.ఆరు నెలల వ్యవధిలో బియ్యం, పప్పులు, కూర గాయలు.. ఇలా ఏది చూసినా 50 శాతానికి పైగా పెరిగాయి. బియ్యం క్వింటాల్ రూ.6 వేల నుంచి 7 వేలు ఉన్నాయి. టమాట తప్ప, ఏ కూరగాయ తీసుకున్నా కిలో రూ.80 పైనే పలుకుతున్నాయి. నిన్నమొన్నటి దాకా రూ.5 ఉన్న కో డిగుడ్డు.. ఇప్పుడు రూ.7కు చేరింది. ఇలా పప్పు, ఉప్పు, చింతపండు, అల్లం, వెల్లుల్లి ఏది ముట్టుకున్నా అగ్గిమండుతున్నాయి. దీంతో పేదలు అల్లాడుతున్నారు. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలోనే పెట్రోల్, డీజిల్ రేట్లు ఎక్కువగా ఉండడంతో ట్రాన్స్ పోర్ట్ ఖర్చులు పెరిగి.ఆ ప్రభావం వస్తువుల రేట్లపై పడుతోందని వ్యాపారులు అంటున్నారు.

ఇక కర్రీ పాయింట్లలో అయితే పది నుంచి పదిహేను రూపాయలకు దొరికే కూర పాతికకు పెంచేశారు. బహిరంగ మార్కెట్ కంటే రైతుబజారులో ధరలు కాస్త తక్కువగా ఉన్నాయి. చిక్కుడు కాయలు కిలో రూ.90 నుంచి 120, చేమ దుంపలు 56, బీట్ రూట్, కీరదోస 40, కంద 60, గోరు చిక్కుడు 55, బెండ కాయలు 50, కాకర కాయలు 60, వంకాయలు రూ.50 నుంచి రూ.60, టమోటో రూ.25, క్యారెట్ రూ. 60, బంగాళా దుంపలు రూ.30, బీరకాయలు రూ.44 నుంచి రూ. 60, కాప్సికమ్, ఫ్రెంచ్ బీన్స్ రూ.70, చిలకడ దుంపలు రూ.40, అల్లం రూ.130కి విక్రయిస్తున్నారు. పెద్ద ఉల్లిపాయ ధర తగ్గినా వెల్లుల్లి ధర విపరీతంగా పెరిగింది. మార్కెట్లో వ్యాపారులు కిలో రూ.400 అమ్ముతోంది. పెరిగిన కూరగాయల ధరలతో వంట వండాలంటే ఆర్థిక భారమవుతోంది. ఎన్నడూ లేని విధంగా కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. చిక్కుడు కాయలు కొనలేని పరిస్థితి కనిపిస్తోంది. ఈ ధరలు నియంత్రిం చటానికి చర్యలు తీసుకోవాలి. పెరిగిన ధరలతో కూరగాయలు కొనాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. అరకేజీ కొనే మేం ఇప్పుడు పావు కేజీతో సరిపెడు తున్నాం. కూరగాయలు లేనిదే వంట ఎలా చేయగలం.. ధరలు తగ్గించటానికి కృషి చేయాలి.

## బియ్యం పిరమాయే ??

మునుపెన్నడూ లేని ధరలతో సామాన్యులు బియ్యం కొనలేక పస్తులుండే పరిస్థితులు తలెత్తాయి. దీంతో సామాన్యుడు విలవిలలాడుతున్నారు. గత సీజన్‌లో రైతులు ధాన్యం రెట్టింపు స్థాయిలో పండించినప్పటికి బియ్యం ధరలు అమాంతం పెరగడంతో మార్కెట్లో సన్నబియ్యం కొనలేకపోతున్నారు. ఇక్కడి పండించిన ధాన్యాన్ని దళారులు అధిక ధరలకు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలకు తరలించడంతోనే బియ్యం ధరలు ఆకాశనంటూతున్నాయి. జిల్లాలో నిత్యం పెరుగుతున్న బియ్యం ధరలతో పూట తిండికి దూరం అవుతున్నామని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బియ్యం ధరలు పెరగడంపై అంతు పట్టడం లేదు. సన్నరకం ధాన్యం పండించడం కొంత తక్కువగా ఉన్నప్పటికీ గతంలో పోలిస్తే ధరలు మాత్రం పెరిగాయి. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి ఈ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తోంది. కొన్నిచోట్ల ధాన్యం బాగా పండినా బియ్యం ధరలు అమాంతం పెరగడంపై సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేసి మిల్లింగ్ అనంతరం తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు తరలిస్తున్నారు. దీన్ని అరికట్టడంలో పౌరసరఫరాల అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. ఫలితంగానే ఈ ఏడాదిలో బియ్యం ధరలు పెరిగాయని, ఇతర రాష్ట్రాలకు ఎగుమతిని నిరోదిస్తే ఈ పరిస్థితి ఉండదని పలువురు అంటున్నారు.

---

### పలు అభివృద్ధి పనులకు
# బోథ్ ఎమ్మెల్యే శ్రీకారం



**ఆదిలాబాద్ జనవరి 04 సూర్య మేజర్ న్యూస్:**
ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మొదటిసారిగా తాంసి మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆర్ అండ్ బి నిధుల ద్వారా మంజూరైన 12 కోట్ల రూపాయలతో కప్పర్ల నుంచి పొచ్చర, వరకు బండల్ నాగపూర్ నుండి సావర్గం,పొన్నరి వరకు నూతనంగా నిర్మించ నున్న రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.అనంతరం బండల్ నాగపూర్ గ్రామంలోని రామలయాన్ని దర్శించుకొని నూతన షెడ్డును ప్రారంభించారు.అదే విధంగా హస్నేన్ హుస్నేన్ దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం



**మంచిర్యాల టౌన్ , జనవరి 04 ,సూర్య మేజర్ న్యూస్ :**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నారాయణ హై స్కూల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గర్మిళ్ల వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్సశిబిరము ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి చూపులో లోపాలు ఉన్న వారిని డాక్టర్లచే పరీక్ష చేయించి వారిలో మోతే బిందు ఉన్న వారిని గుర్తించి రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ నందు ఆపరేషన్ పేషెంట్ మరియు వెంట ఉన్న ఒక అటెండర్ వ్యక్తికి కూడా ఉచిత భోజనము మరియు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కంటి లోపాలు ఉన్నవారు పాల్గొన్నారు వారికి నేత్ర వైద్యులు అభిషేక్ కరిచే పరీక్షలు చేయించి కోసం సుమారు 40 మందిని రేకుర్తికి తరలించారు.



---

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ జనవరి 04 సూర్య మేజర్ న్యూస్**
కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు.గురువారం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ బుడ్లను, పంపిణీ చేశారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు గ్యాస్ పోయ్యితో పాటు ఒక సిలిండర్ ను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉజ్వల యోజన పథకం కేంద్ర ప్రభుత్వ ప్రధాన పథకాలలో ఒకటనీ అన్నారు.దేశవ్యాప్తంగా వెనుకబడిన, పేద వర్గాల మహిళలకు స్వచ్ఛమైన వంట ఇంధనాన్ని అందించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని,హిళలు కట్టెల పొయ్యిపై వంట చేస్తూ పొగతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని ప్రధాని మోడీ అందుబాటులోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు.నియోజకవర్గంలో లబ్ధిదారులైన మహిళలు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా గ్యాస్ కనెక్షన్ ఇవ్వటం జరుగుతుందని, దీనికోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం,05 జనవరి 2024

# నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తాం

## - ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముధోల్, జనవరి4 ,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం క్యాంపు కార్యాలన్నీ నాయకులతో కలిసి ప్రారంభించారు. పురోహితుల వేద మంత్రోచ్చరణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో ప్రవేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రామారావు పటేల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో నన్ను గెలిపించిన





ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రధానంగా నియోజకవర్గంలో వైద్య, విద్య, సాగునీటి రంగాలకు, అధిక ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. నియోజకవర్గంలో ఎన్నో సమస్యలతో కొట్టుమిడుతున్నాయని ఆ సమస్యల్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ముధోల్, భైంసా తనకు రెండు కళ్ళు లాంటివని వీటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అదిలాబాద్ పార్లమెంటు కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య, బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రామనాథ్, నారాయణరెడ్డి, రవికుమార్ పాండే,నర్సా గౌడ్ ,బాసర జెడ్పిటిసి వసంతా రమేష్, ముధోల్ మండల బీజేపీ అధ్యక్షుడు కోరి పోతన్న ముధోల్ మండల కన్వీనర్ తాటివా రమేష్, సర్పంచ్ రాజేందర్, సప్పటోళ్ల పోతున్న, చంద్రకాంత్ పాటిల్, సుదర్శన్ ధర్మపురి, ఎంపిటిసి దేవోజి భూమేష్, సంతోష్, మాజీ ఉప సర్పంచ్ మోహన్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు బత్తినోళ్ళ సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

## - మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్
## - ముధోల్అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం
## - మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

**ముధోల్, జనవరి 04 ,సూర్య మేజర్ న్యూస్**

అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ అన్నారు. గురువారం భైంసా పట్టణంలోని కమల ఫ్యాక్టరీలో మాజీ ఎమ్మెల్యే సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గంగారెడ్డి ఆధ్వర్యంలో గనోర, రువ్వి గ్రామాలకు చెందిన నాయకులు పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు దరఖాస్తుదారులకు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆత్మ స్వరూప్, నాయకులు ముత్యం రెడ్డి, ఖలీద్ పటేల్, సాయ రెడ్డి, ఎం ఏ అజీజ్, భోజరెడ్డి, నాయకులు వెంకట్, నారాయణ రెడ్డి, మంత్రి రాములు, సావుల బాబు, పెద్దకాపు దేవన్న, తదితరులు, పాల్గొన్నారు.




# కేజిబివి,విద్యార్థులు సాఫ్ట్ బాల్, క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో ఎంపిక

**నేరడిగొండ జనవరి 04 సూర్య మేజర్ న్యూస్,**

కొమురం భీమ్ జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాయ్స్ జూనియర్ కలశాలలో ఇటీవల నిర్వహించిన అండర్ 14 సాఫ్ట్ బాల్ పోటీల్లో నేరడిగొండ మండల కేజీబీవీ,పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినులు పోటీలో పాల్గొన్నారు.అందులో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాయని, కేజీబీవీ ప్రత్యేక అధికారిని రజిత,గురువారం విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు,.పి.ఈటి స్నేహ,కోచ్ రవి, ఉపాధ్యాయ బృందం విద్యార్థినులను అభినందించారు.



# శిశు మందిర్ పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన



**భైంసా,జనవరి 04,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ సుభద్ర నిలయం పులేనగర్ పాఠశాలలోని 4వ తరగతి విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా మిర్జాపూర్ గ్రామంలోని చెరువులు,తూములు పరిశీలించి వాటి యొక్క పనితీరు గురించి గ్రామ రైతు రాము ద్వారా అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా మిర్జాపూర్ గ్రామంలోని కుమ్మరి




వృత్తిదారుడు భోజన్న విద్యార్థులకు కుండలు చేసే విధానం గురించి వివరించారు.అనంతరం భైంసా పట్టణంలోని మిషన్ భగీరథ ప్లాంట్ ను సందర్శించి నీటిని శుద్ధి చేసే విధానం మరియు నీటి సరఫరా గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండేల దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వయంపరిశీలన ద్వారా విషయ పరిజ్ఞానం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ సట్ల పోతన్న,పాఠశాల ఉపాధ్యాయులు సుజాత,సుష్మ, కృష్ణ ,శ్రీధర్,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన అధికారులూ నిర్లక్ష్యం

## - ఆగ్రహంతో వెనుదిరిగినా దరఖాస్తుదారులు

**చింతల మనేపల్లి,జనవరి 04,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని దిందా గ్రామంలో ప్రజ పాలన ధరఖాస్తు స్వీకరణకు అధికారులు లేక ఉదయం నుంచి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొన్న ఘటన చింతలమానేపల్లి మండలం దిందా గ్రామంలో జరిగింది.స్థానికుల కథనం ప్రకారం ఉదయం నుంచి దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చిన దరఖాస్తుదరులు స్వీకరణ అధికారి లేక ఉదయం నుంచి వేచి చూడాల్సిన పరిస్థితి అని అధికారి ఇంకా రావడం లేదు అని మల్టీ పర్పస్ వర్కర్‌నీ అడగగా వస్తారు కొంచెం సమయం ఆగండి లేదా నాకు ఇవ్వండి.అని దరఖాస్తుదరులతో దురుసుగా ప్రవర్తించడమే కాకుండ సాయంత్రం 3గంటల సమయం అయినా అధికారి రాక పోవడంతో ఆందోళనకు దిగారు.అధికారి లేకుండా దరఖాస్తులు ఎలా స్వీకరిస్తారని, స్టాంప్ కానీ ముద్ర కానీ లేకుండా ఎలా స్వీకరిస్తారని ప్రశ్నించారు.



# పునరావస ఇళ్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

- ఇళ్ళ నిర్మాణంలో ఎలాంటి లోపలు ఉండొద్దు
- అధికారులకు పలు సూచనలు - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



**కడెం,డిసెంబర్ 04,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామంలో నిర్మిస్తున్నటువంటి పునరావసగృహాలను గురువారం ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు పునరవాస గృహాల నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేకుండా నిర్మించాలని అన్నారు. అడవుల నుండి బయటకు వస్తున్న అడవి బిడ్డలకు నాణ్యమైన గృహాలను అందించే బాధ్యత అధికారుల పైన తమ పైన ఉన్నదని పేర్కొన్నారు.పునరవాసగృహాలలో అన్ని సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు అందించాలని అధికారులకు సూచించారు. పునరవాస గృహాలను నాసిరకంగా నిర్మిస్తే వాటిపై విచారణ జరిపి నాసిరకంగా నిర్మించినట్లు రుజువైతే కాంట్రాక్టర్ కు బిల్లులు విడుదల చేయకుండా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. అలాగే త్వరలోనే పంచాయతీరాజ్ ఈ ఈ తో కలిసి పరిశీలిస్తామని వారు తెలిపారు.పునర్వాస నిర్వాసితులకు అటవీ శాఖ అధికారులు త్వరగా వ్యవసాయ భూమిని కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం చిన్న బెల్లాల్ గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి ప్రజా పాలన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు లబ్ధిదారులు ప్రతి ఒక్కరు అర్హత కలిగిన సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలోనే 6 గ్యారంటీలను పక్కగా అమలు చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలం ఎంపీపీ ఆంటోనీ అలెగ్జాండర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, ముస్కు రాజు జగన్ రెడ్డి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

**ముధోల్, జనవరి04,సూర్య మేజర్ న్యూస్**

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. గురువారం తానూర్ మండలంలోని నంద్గావ్‌లో తహసీల్దార్ లింగం మూర్తి, సింగన్ గావ్, దౌల్తాబాద్ గ్రామాలలో ఎంపిడిఒ శ్రీనివాస్ రావులతో కలిసి వైస్ ఎంపిపి చంద్రకాంత్ యాదవ్ ప్రజాపాలనను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో అర్హులైన వారు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డు లేని వారు ప్రత్యేకంగా దరఖాస్తు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ మోహన్ సింగ్, వ్యవసాయ విస్తరణ అధికారి అశ్ఫాద్ హైమద్, ఏపీఓ గంగాధర్, ఐసిడిఎస్ శారద, తానూర్ గ్రామ సర్పంచ్ తాడేవార్ విట్టల్, నందగావ్ గ్రామ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఘని, దౌల్తాబాద్ గ్రామ సర్పంచ్ వాగ్మారే శ్యామల, సంజయ్ మాజీ కోఆప్షన్ మెంబర్ చంద్రకాంత్ యాదవ్, వివిధ గ్రామాల మండల అధికారులు, ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పిడిఎస్,యూ విద్యార్థి సంఘంలో చేరిక

**ఆదిలాబాద్ జనవరి 04 సూర్య మేజర్ న్యూస్,** ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాడవి గణేష్ తో పాటు ముఖ్య కార్యకర్తలు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొమురం భీం బవన్ లో పి.డి.ఎస్.యూ. రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్నారపు రాజేశ్వర్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి జగజంపుల తిరుపతిల ఆధ్వర్యంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంలో చేరారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్నారపు రాజేశ్వర్,రాష్ట్ర సహాయ కార్యదర్శి జగజంపుల తిరుపతిలు మాట్లాడుతూ పి.డి.ఎస్.యూ సంస్థగత ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి సంఘములో చేరడాన్ని తెలంగాణ రాష్ట్ర కమిటిగా స్వాగతిస్తున్నామని,జిల్లాలో మరింత నిర్మాణాత్మకంగా పి.డి.ఎస్.యూ విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు. జిల్లాలో విద్యారంగ సమస్యలు అనేకంగా ఉన్నాయని,అట్టి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేయాలని అన్నారు.పెండింగులో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోపి.డి.ఎస్.యూ జిల్లాఅధ్యక్షుడు హరీష్,నాయకులు శ్రీకర్‌లు ఉన్నారు.

## సదరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి

**మంచిర్యాల,జనవరి 04,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈ నెల 9వ తేదీ నుండి నిర్వహించనున్న సదరం శిబిరాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శిబిరం నిర్వహించడం జరుగుతుందని, గతంలో పొందిన సదరం సర్టిఫికెట్ కాల పరిమితి పూర్తయిన వారు రెన్యువల్ కొరకు, నూతన సర్టిఫికెట్ పొందేందుకు అభ్యర్థులు మీ-సేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకొని సకాలంలో హాజరు కావాలని తెలిపారు. ఈ నెల 9, 24 తేదీలలో శారీరక దివ్యాంగులు-ఆర్థో (100 మంది), 12, 22 తేదీలలో మూగ, చెవుడు (100 మంది), 19, 31 తేదీలలో కంటిచూపు (60 మంది), 23, 30 తేదీలలో మానసిక దివ్యాంగులు (100 మంది) శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు సకాలంలో హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అర్హత ఉన్న వారు ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలి.ఎంపీపీ పెందుర్ అమృత్ రావ్

**సిరికొండ జనవరి 04 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని రీమ్మ గ్రామంలో ప్రజా పాలన భాగంగా అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ సర్పంచ్ అనిల్ కుమార్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడ జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ పెందుర్ అమృత్ రావ్ తహశీల్దార్ ఉపేందర్ కలిసి తో కలిసి దరఖాస్తు స్వీకరించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అర్హత గల వారందరూ కూడా ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండు. పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్. వార్డు మెంబర్లు గ్రామ పటేల్ సిడం శంకర్. సిడం నాగోరావ్. కార్బారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సంక్షేమమే ధ్యేయం

- జెట్టి శంకర్రావు ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్

**శ్రీరాంపూర్, జనవరి 04, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఆర్కె-7 మైన్‌లో గురువారం ఐఎన్టియుసి భరోసా యాత్రను బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఐఎన్టీయూసీ ఎప్పుడు పోరాడుతుందని తెలియజేశారు.ఎన్నికలలో గెలుపు ఓటమిలు సహజమని భావించి కార్మికుల సమక్షంలో ఉంటూ కార్మికుల సంక్షేమం కోసం, హక్కుల కోసం ఐఎన్టియుసి ఎప్పుడు పోరాడుతూ ఉంటుందని కార్మికులు కార్యకర్తలు నిరాశ చెందకుండా కాంగ్రెస్ పార్టీ అండతో ముందుకు సాగుతూ ఐఎన్టియుసి ని, సమిష్టిగా మరింత బలోపేతం చేసుకుందామని అన్నారు.ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఏవైతే హామీలు ఇచ్చామో వాటిని గురుతర బాధ్యతతో తప్పకుండా కృషిచేసి కార్మికుల కోరికలను నెరవేరుస్తామని, కార్మికుడు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఇన్ కామ్ టాక్స్ కార్మికుడు కష్టపడి శ్రమించి సంపాదించిన జీతంలో సగం జీతం ఇన్ కామ్ టాక్స్ కె పోతుంది అని, దీనిని పరిష్కరించడం కోసం, పారిశ్రామిక ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం కొత్త అండర్ గ్రౌండ్ మైన్స్ తవ్వించి నిరుద్యోగాన్ని రూపుమాపడం కోసం ఐఎన్టియుసి నిరంతరం కృషి చేస్తుందని, అన్నారు.గుట్కా షెడ్ లో పనిచేస్తున్న మహిళా కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి చదువుకున్న మహిళ కార్మికులను ఇలా గుట్కా షెడ్‌లో పెట్టి ఇబ్బందులకు గురి చేయకూడదని వారికి అనుకూలమైన చోట పని కల్పించాలని యజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఇక నుండి ఏ కార్మిక సంఘం ఏ విధంగా పని చేస్తుందో మీరే చూస్తారని కార్మికులు కార్యకర్తలు కలిసి ఐక్యంగా ఉంటూ ప్రణాళిక రూపొందించుకొని ఐఎన్టియుసి ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కలవేనా శ్యామ్ ,కార్యదర్శి గరిగె స్వామి కేంద్ర నాయకులు ల్యాగాల శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శి శ్రీకాంత్ ,ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షుడు జె నర్సింగ్ ,జిల్లా కార్యదర్శి భీమ్ రవి,బ్రాంచ్ నాయకులు తూమ్ జీవం రావు, వెంకటస్వామి ,సదానందం,వెంకటేష్ ,రాకేష్ రెడ్డి ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఇంటలిజెన్స్ కమిటీ ఏర్పాటు..జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**నిర్మల్ ప్రతినిధి,జనవరి04,సూర్య మేజర్ న్యూస్**

రాబోయే పార్లమెంట్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల సమయంలో చేసిన ఖర్చు డబ్బు మద్యం ఇతర వస్తువుల పంపిణీ పట్టివేతకు సంబంధించి సమాచారం ఆధారంగా ప్రాథమిక నివేదిక సమర్పించాలని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు సూచించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సున్నితమైన నియోజకవర్గాలలోని ప్రాంతాలను గుర్తించుటకు గురువారం మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇంటలిజెన్స్ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాస్థాయి కమిటీలు రెవెన్యూ తో పాటు పోలీస్, ఎక్సైజ్, ఐటీ, బ్యాంకింగ్, కమర్షియల్ ట్యాక్స్ తదితర శాఖల అధికారులు సభ్యులుగా ఉండి గత అసెంబ్లీ పార్లమెంటరీ ఎన్నికల సమయంలో ఖర్చు చేసిన డబ్బు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీ పట్టివేతల వివరాల ఆధారంగా ప్రాథమిక నివేదిక ఏర్పాటు చేయాలని అన్నారు ఆ నివేదిక ఆధారంగానే ఎన్నికల సంఘం గుర్తించి వాటిని ప్రత్యేకంగా పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు పాలనాధికారి కిషోర్ కుమార్, అడిషనల్ ఎస్పీ వీరన్న, ఎక్సైజ్ శాఖ అధికారులు, లీడ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ ,ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్ అధికారులు, ఎలక్షన్స్ సూపరెంటెంట్శ్రీనివాస్,రాకేష్,తదితరులు పాల్గొన్నారు,



# పోలీసుల అదుపులోకి మట్కా జూదరులు

## 30 వేల నగదుతో పాటు ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం




**అదిలాబాద్ జనవరి 04 సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో పేకాట, మట్కా,గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఆదేశానుసారం ,సీసీఎస్ ఎస్సై డి.సాయినాథ్, జైనథ్ సీఐ కోల నరేష్,సీసీఎస్ సిబ్బందితో కలిసి పిప్పెర్వాడ టోల్ ప్లాజా వద్ద కొంతమంది అమాయక యువత వద్ద మట్కా నిర్వహణ చేస్తూ మహారాష్ట్ర లోని బోరి వద్ద గల అశోక్ సామ్రాట్, గోలురాయ్‌లతో మట్కా నిర్వహణ జరుపుతున్న సమాచారం మేరకు ఉట్నూర్, హస్నపూర్ కి చెందిన 9 మంది మట్కా జుదరులను మాదవి జంగు, మెట్ పల్లి పరమేశ్వర్, షేక్ ఇమ్రాన్, రమేష్, షేక్ సమీర్, అనిల్ కుమార్, విస్ల రెడ్డి, ఉత్తమ్, కరణ్ లపై దాడి చేసి పట్టుకొన్నారు. వారి వద్ద నుంచి 30,470 రూపాయల నగదు, (7)సెల్ ఫోన్లను, రెండు మోటార్ సైకిల్లు, ఒక ఆటో సీజ్ చేశారు. జైనాథ్ పి.ఎస్ లో కేసు నమోదు చేయనున్నట్లు ఇన్స్పెక్టర్ డి.సాయినాథ్ తెలిపారు. చాకచక్యంగా ఒకేసారి (9) మంది మట్కా జుదరులను పట్టుకున్న సిసిఎస్ ఎస్సై డి.సాయినాథ్ ,జైనథ్ సి.ఐ కోల నరేష్, సిసిఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## నాగోబా జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఐ టిడిఎ పిఓ చాహత్ బాజ్ పాయ్**

**- వచ్చేనెల 9నుండి నాగోబా జాతర ఉత్సవాలు మొదలు**

**-నాగోబా జాతర పై అధికారులతో సమీక్ష సమావేశం**

**ఇంద్రవెల్లి 04 జనవరి సూర్య మేజర్ న్యూస్ :**

వచ్చే నెల 9న ప్రారంభం కానున్న నాగోబా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఐటిడిఏ పీవో చాహత్ బాజ్ పాయ్ వివిధ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మండలంలోని కేస్లాపూర్ నాగోబా దర్బార్ హాల్లో వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా నాగోబా దేవతను కలెక్టర్ పిఓ దర్శించి




ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మెస్రం వంశీయులు శాలువాలతో సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న జాతర ఏర్పాట్లను కలెక్టర్ పిఓ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమీక్షా సమావేశంలో వివిధసంబంధిత శాఖల వారీగా జిల్లా అధికారులు పాల్గొన్నారు. వారితో గత నాగోబా జాతరలో శాఖల వారీగా అప్పగించిన పనులతో పాటు భక్తులు మెస్రం వంశీయులకు కల్పించిన సౌకర్యాలు ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈసారి నాగోబా దర్శనానికి మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ బస్సులు పెంచాలని సూచించారు.ఆలయ పెండింగ్ పనులను త్వరతగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా పెట్టాలని అన్నారు. జాతరలో ఎలాంటి ఆ వాంఛనీయ సంఘటనలో జరగకుండా అధిక సంఖ్యలో పోలీసులను పెంచుతూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ వారికి ఆదేశించారు.అంతకుముందు మెస్రం వంశీయులు మాట్లాడుతూ నాగోబా దర్శనానికి ఇతర రాష్ట్రాల నుండి ఆదివాసులు అధిక సంఖ్యలో వస్తుండడంతో ఆర్టీసీ బస్సులను పెంచాలన్నారు. నాగోబా అభిషేకానికి గోదావరి నది నుండి తెచ్చే పవిత్రమైన శుద్ద జలాన్ని కాలినడకన తెచ్చుకోవాల్సి ఉంటుంది కాబట్టి కేస్లాపూర్ నుండి హర్కాపూర్ వరకు కొంత ఇబ్బందిగా ఉండడంతో బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ముత్నూర్ నుండి కేస్లాపూర్ వరకూ వచ్చే రోడ్డును మరమ్మత్తులు చేయాలని విన్నవించారు. జాతర ప్రారంభం నుండి ముగిసే వరకు పరిశుద్ధ పనులను శుభ్రతను పాటించాలని అధికారులకు సూచించారు.నీటి సరఫరా సక్రమంగా జరగాలని మరుగుదొడ్ల అవసరమైన మేరకు ఏర్పాటు చేయాలని ఆర్ డబ్ల్యూఎస్



అధికారులను ఆదేశించారు.మెస్రం వంశీయులు విన్నవించిన అనేక సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ నిర్దేశించిన గడువులోగా కేటాయించిన పనులను పూర్తిచేయలన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేందర్ ఆర్డీవో సురేష్ కదం డిఆర్డిఓ కిషన్,డీపీవో విష్ణు తహ సిల్దార్ ప్రవీణ్ సర్పంచ్ మెస్రం రేణుక కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం,ఆలయ పీఠాధిపతి వెంకట్రావ్, ఈఓ రాజమౌళి, ఇంద్రవెల్లి ఎస్సై డీ సునీల్ కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభయ హస్తం ప్రజాపాలన కార్యక్రమంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**లోకేశ్వరం, జనవరి 04,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'అభయ హస్తం – ప్రజాపాలన' కార్యక్రమం గురువారం లోకేశ్వరం మండలంలోని ధర్మోర గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై అధికారుల పనితీరును పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా అర్హులకు అప్లికేషన్లు ఇవ్వటంలో ఏవిధమైన అవకతవకలు ఆస్కారం ఉండరాదని అధికారులను ఆదేశించటం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రాముల సర్పంచ్ లు,జెడ్పీటీసీ, ఎంపీటీసీలు,బిజెపి నాయకులు,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కుబీర్ స్మశాన వాటికలో శివుని విగ్రహ నిర్మాణానికి పనుల ప్రారంభం



**కుబీర్,జనవరి 04,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలోని స్మశాన వాటికలో శివుని విగ్రహ ఏర్పాటుకు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి మాట్లాడుతూ మండల కేంద్రంలోని స్మశాన వాటిక అభివృద్ధికి దోహదపడుతున్న ప్రజాప్రతినిధులకు,కుల సంఘాలకు,అధికారులకు, దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అన్నదాతగా మారి విద్యార్థుల ఆకలిని తీరుస్తున్న అధ్యాపకుడు

**లోకేశ్వరం,జనవరి 04,సూర్య మేజర్ న్యూస్**



లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కార్గాం వినోద్ కుమార్,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించడానికి వస్తున్న విద్యార్థుల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మరియు ఇంటిలో భోజనం సమయానికి కాక వారు కళాశాలకు ఆలస్యంగా వస్తున్న కారణాన్ని తెలుసుకొని తానే స్వయంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ఆకలిని దృష్టిలో ఉంచుకొని మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసిన అధ్యాపకుడు వినోద్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా మాధ్యమిక విద్య అధికారి జాదవ్ పరశురాం,కళాశాల ప్రిన్సిపాల్ జి.తుకారం, కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్సి గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తులకు విశేష స్పందన

**కుబీర్,జనవరి 04,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలంలోని పల్సి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తులకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా కుబీర్ మండల ఎంపీడీవో లింబాద్రి మాట్లాడుతూ అభయహస్తం దరఖాస్తులలో ఎటువంటి తప్పులు జరగకుండా ప్రజలకు సహకరించాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ రాముల కవితా రాజేశ్వర్,ఎంపీటీసీ రాజమణి హన్మండ్లు,ఉప సర్పంచ్ డి.దత్తాత్రి,విడిసి చైర్మన్ నిమ్మ లక్ష్మణ్,ఏపిఎం రమేష్, ఏఈఓ అరుణ్, గ్రామపంచాయతీ కార్యదర్శి పాండురంగ్,కుబీర్ మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజన్న, అంగన్వాడి సూపర్వైజర్,గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## కార్మికులకు ఎస్ ఎల్ పి ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలి

**- ఎస్ కే బాజీ సైదా శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి**

**శ్రీరాంపూర్, జనవరి 4, సూర్య మేజర్ న్యూస్:**

వేజ్ బోర్డ్ అగ్రిమెంట్ ప్రకారం ఒకే క్యాటగిరి లో అండర్ గ్రౌండ్ కార్మికులు ఏడు సంవత్సరాలు సర్ఫేస్ లో పనిచేసే కార్మికులు ఎనిమిది సంవత్సరాలు పనిచేస్తే ఎస్ ఎల్ పి గా ప్రమోషన్ ఇవ్వాలి అని బ్రాంచి కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్ ఎల్ పి ప్రమోషన్ లెటర్స్ ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తారీఖున కార్మికులకు అందజేయాలి, అని, పోయిన సంవత్సరం వరకు జనవరి ఒకటో తారీకునే యాజమాన్యం గుర్తింపు కార్మిక సంఘం హంగామా చేసి కార్మికులకు ఎస్ ఎల్ పి ఇచ్చిన యాజమాన్యం, ఈ సంవత్సరం కార్మికులకు రావాల్సిన ఎస్ఎల్పి ప్రమోషన్లను ఎందుకు ఇవ్వలేదని ఏఐటీయూసీగా ప్రశ్నిస్తున్నాం అని అన్నారు. యాజమాన్యం వెంటనే కార్మికులకు రావాల్సిన ఎస్ఎల్పి ప్రమోషన్లను ఈ వారంలోనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. పాల్గొన్నవారు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే వీరభద్రయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముష్కి సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు సహాయ కార్యదర్శి మోతుకూరి కొమురయ్య. పాల్గొన్నారు.

# నాసిరకం పనులతో గ్రామ పంచాయతీ కార్యాలయం...





- నాణ్యత ప్రామాణాలు పాటించని గుత్తే దారు..
- రూ 20 లక్షలతో చేపట్టిన నిర్మాణ పనులు..
- మొదట్లోనే కుంగిన బేస్ మెంట్..
- లోపించిన సంబందితాధికారుల పర్యవేక్షణ..
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

**పెంబి, జనవరి 4, సూర్య మేజర్ న్యూస్ :**
సరైన నాణ్యత ప్రామాణాలు పాటించకుండా చేపట్టిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులతో మొదటి దశలోనే బేస్ మెంట్ కుంగిన ఘటన పెంబి మండలంలోని తాటిగూడ గ్రామంలో జరిగింది. ఒకటి కాదు రెండు కాదు రూ,20 లక్షలతో మంజూరు అయిన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులు నాణ్యత లోపంతో నాసిరకం గా చేపట్టడంతోనే బెస్ మెంట్ కుంగిందని తాటిగూడ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వా నికి చెందిన ఏ చిన్న కార్యక్రమం అయిన,గ్రామంలో ఏ సమస్యలు ఉన్న సమావేశాలు నిర్వహించుకొని ఉపయోగించుకునే ప్రభుత్వ కార్యాలయం పనులు నాసిరకంగా నిర్మించడం లో గుత్తే దారు, సంబందించిన అధికారుల పని తీరుకు అద్దం పడుతోంది. గ్రామంలో అన్ని వసతులతో పంచాయతి భవనం ఉండాలి అని ప్రభుత్వ భూమి లేకపోవడంతో గ్రామస్థులందరు కలిసి రూ 6,60,000 లతో అదే గ్రామానికి చెందిన వ్యక్తి దగ్గర భూమిని కొని పంచాయతీ భవనం కొరకు అందించినట్లు తెలిపారు.

### లోపించిన అధికారుల పర్యావేక్షణ

పరిపాలనా సౌలభ్యం కొరకు నిర్మించే గ్రామ పంచాయతీ నిర్మాణ పనులను సంబంధిత ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడంతోనే గుత్తే దారు ఇష్ట రాజ్యంగా పనులు చేస్తున్నాదని గ్రామస్థులు అంటున్నారు. బెస్ మెంట్ కుంగిన రోజు నుండి ఒక్కసారి కూడా సంబందిత గుత్తే దారు, ఏ ఈ, డీఈ లు ఎవరు వచ్చి చూడాలేదని గ్రామస్థులు పేర్కొన్నారు.అన్ని లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించే పంచాయతీ భవన నిర్మాణ పనులు అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ నాణ్యతగా చేపట్టాలని కోరుతున్నాను.లేకపోతే జిల్లా కలెక్టర్ వరకు వెళ్లి ఫిర్యాదు చేస్తామని అన్నారు.

## ఘనంగా ఇంటింటా హనుమాన్ చాలీసా పారాయణం

**నిర్మల్, జనవరి 4, సూర్య మేజర్ న్యూస్ :**
హనుమాన్ ఆధ్యాత్మిక బోధకులు కత్రోజ్ అశోక్ చారిఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఇంటింటా హనుమాన్ చాలీసా పారాయణం



నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం అశోక్ చారి పలువురికి హనుమాన్ లాకెట్లను వేశారు. ఇందులో బీసీ సంక్షేమ సంఘం నాయకులు డాక్టర్ కృష్ణంరాజు, చంద్రశేఖర్, రమేష్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**నిర్మల్, జనవరి 4, సూర్య మేజర్ న్యూస్ :**
మున్సిపాలిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మన సురేష్ డిమాండ్ చేశారు. నిర్మల్ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట తమ సమస్యల



పరిష్కరించాలని చేపట్టిన మున్సిపల్ కార్మికుల నిరసనకు సిఐటియు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, వారి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## రెండవ అంతర్జాతీయ తెలుగు మహా సభలకు జిల్లా కవి వెంకట్

**నిర్మల్ జనవరి 4, సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవి వెంకట్ 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు-2024 కు ఎంపికయ్యారు. ఆంధ్ర సారస్వత



పరిషత్, చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యములో ఆంధ్రప్రదేశ్ లోనితూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో 5,6,7 తేదీలలో జరిగే 2 వ అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలువురు కవులు ఆయనను అభినందించారు.

## నిర్మల్ లో వైభవంగా రాములోరి అక్షింతల శోభాయాత్ర

**నిర్మల్, జనవరి 4, సూర్య మేజర్ న్యూస్ :**
శ్రీరామాజన్మభూమి తీర్థయాత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ హనుమాన్ నుండి ప్రధాన వీధుల గుండా రాములోరి అక్షింతల శోభాయాత్ర వైభవంగా కొనసాగింది.



సోంవార్ పెట్, కాల్వగడ్డ, బెస్తవార్ పెట్ మహిళలు మంగలహారతులతో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలకు స్వాగతం పలికారు. హనుమాన్ మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అర్హులైన అందరికీ పథకాలు వర్తిస్తాయి

**- ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**

**బెల్లంపల్లి, జనవరి 4, సూర్య మేజర్ న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం బెల్లంపల్లి పట్టణంలోని 22వ వార్డులో ఏర్పాటు చేసారు,




ఈకార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి, ప్రజా పరిపాలన లో అందరు దరఖాస్తు చేసుకోవాలి అని కోరారు, అర్హులైన వారందరికీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందజేస్తామని ఎవరు ఆధారపడి వద్దని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మునిమంద స్వరూప, నాయకులు మనమంద రమేష్, మున్సిపల్ కమిషనర్ ఆర్ భుజంగరావు,మున్సిపల్ మేనేజర్, ఏఈఈ, టీ వో, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మున్సిపల్ సిబ్బంది,మెప్మా సిబ్బంది ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి

**బెల్లంపల్లి, జనవరి 4, సూర్య మేజర్ న్యూస్ :**
నేన్నల మండలం కృష్ణ పెల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన పుట్లసిరి చిన్నన్న, గంగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన బెల్లంపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కృష్ణపెల్లి గ్రామం లోని 2 వార్డు మెంబర్ మామిడి నారాయణ తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి ఎంపిటిసి బొమ్మన హరీష్ గౌడ్, నేన్నేల సర్పంచ్ తోట సుజాత శ్రీనివాస్, కన్నెపల్లి మండల్ ఎంపీపీ సృజన నర్సింగరావు, కృష్ణపెల్లి సర్పంచ్ సంధ్య మహేష్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం, 5 జనవరి 2024

# సింగరేణి సేవా సమితి ఉత్పత్తుల కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు





**రామకృష్ణాపూర్, జనవరి 4, సూర్య మేజర్ న్యూస్ :** మందమర్రి మోడల్ స్కూల్ కి చెందిన ఇంటర్మీడియట్ సి.ఈ.సి ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులు గురువారం రామకృష్ణాపూర్ లోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే విశిష్ట ఉత్పత్తుల కేంద్రాన్ని సందర్శించారు. వృత్తివిద్య (వొకేషనల్ ఎడ్యుకేషన్) సందర్శనలో భాగంగా ఎంబ్రాయిడరీ చేయు విధానము, చేతి సంచులు తయారీ పై శిక్షణ పొందారు. ఇలాంటి సందర్శన ద్వారా విద్యార్థులు చదువుతో పాటుగా వృత్తి విద్య అయిన అప్పారెల్ (వివిధ రకాలైన దుస్తులు కుట్టుట) యందు నైపుణ్యం సంపాదించుకోగలరని మందమర్రి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జయకృష్ణ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో అప్పరెల్ శిక్షకురాలు స్వప్న, ఉపాధ్యాయులు శ్రీకాంత్, కమలాకర్ పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

### - డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్




**బెల్లంపల్లి, జనవరి 4, సూర్య మేజర్ న్యూస్ :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న డిగ్రీ విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉపకార వేతనాలకు, బోధనా రుసుముకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆదేశాలను అనుసరించి కళాశాలలో చదువుతున్న బిఏ, బీకాం,బీఎస్సి ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరానికి ఫ్రెష్ మరియు రెన్యువల్ దరఖాస్తులు చేసుకోవడానికి గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈబీసీ,మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులు, ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోనివారు ఎవరైనా ఉంటే తప్పక ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపకార వేతన దరఖాస్తుకు జత చేయవలసిన ధ్రువీకరణ పత్రాల వివరాల కోసం వెంటనే కళాశాలలోని కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## నిర్మాణం పూర్తయినా ప్రారంభం కాని వైనం...

### - అరకొర వసతులలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహణ




**పెంబి,జనవరి 4, సూర్య మేజర్ న్యూస్ :** గర్భిణీలు చిన్న పిల్లల సంక్షేమం కోసం ఉపయోగించే అంగన్వాడీ కేంద్ర భవనాలు నిర్మాణం పూర్తి అయిన ప్రారంభానికి మాత్రం నోచుకోవడం లేదు. పెంబి మండలంలోని శేట్ పల్లి, కోలాం గూడా గ్రామాలకు ఐటీడీఏ నుండి రూ,5 లక్షలతో కొత్తగా నిర్మించిన అంగన్వాడీ భవనాలు నిర్మాణం పూర్తి అయి నెల గడుస్తున్నా సంబంధిత అధికారుల పట్టింపు లోపంతో ప్రారంభానికి నోచుకోని స్థితిలో ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు.కొత్త భవనాలు ప్రారంభించక పోవడంతో అదే గ్రామంలోని గ్రామ పంచాయతీలలో అర కొర వసతులతో కాలం వెళ్ళాదీయాల్సిన పరిస్థితి కొనసాగుతుంది. సంబంధిత అధికారులు ఈ అంగన్వాడీ భవనాలపై దృష్టి సారించి నిర్మాణం పూర్తయిన కేంద్రాలను త్వరగా ప్రారంభించాలని కోరుతున్నారు.

## మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

### - రోడ్డు సౌకర్యం సరిగ్గా లేక అవస్థలు



**పెంబి, జనవరి 4,సూర్య మేజర్ న్యూస్ :** పెంబి మండలంలో మారుమూల గ్రామాల గిరిజన ఆదివాసుల ప్రజలు బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందిలు ఎదురుకొంటున్నారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మంచికంటి లక్ష్మణ్ అన్నారు. మండలంలోని శెట్పల్లి, పుల్గం పాండ్రి, అంకెన,రాయదారి తదితర గిరిజన గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ఆయా గ్రామాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో పుల్గం పాండ్రి గ్రామం దాకా బస్సు వచ్చేదని, రోడ్డు సౌకర్యాలు మెరుగుపర్చి తిరిగి ఆ గ్రామం దాకా బస్సుని పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు.ఇందులో మహేష్ నాగుల భీమేష్, సట్ల గంగన్న, సించు నర్సయ్య నైథం రాజు, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవరకోట ఆలయంలో దీపోత్సవం

**నిర్మల్, జనవరి 4, సూర్య మేజర్ న్యూస్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని అతి ప్రాచీన ఆలయమైన శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవరకోట ఆలయంలో గురువారం దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా 19వ రోజు కుత్తు విలకేరియా పాశురము సందర్భంగా స్వామివారికి అమ్మవారికి గుత్తి దీపములతో మహిళల చేత



వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాశురంలోని విశిష్టతను శ్రీశ్రీరామకన్నం వివరించారు. ఇందులో ఛైర్మన్ శ్రీధర్, భక్తులు ఉన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

**నిర్మల్, జనవరి 4, 2024, సూర్య మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన ఉపాధ్యాయ పదోన్నతుల్లో బయోసైన్స్ విభాగంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి



సన్మానించారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన వారిని శాలువాతో సత్కరించారు. బయోసైన్స్ ఫోరమ్ అధ్యక్షుడు రాపెల్లి సత్యం, జనరల్ సెక్రటరీ సుష్మరాణి, మోహనరావు, మిట్టపల్లి నర్సయ్య ఉన్నారు.

## బెల్లంపల్లి కి చేరిన శ్రీరాముని అక్షంతలు.

**బెల్లంపల్లి, జనవరి 4 సూర్య మేజర్ న్యూస్ :** బెల్లంపల్లి హనుమాన్ బస్తి 33 వ వార్డుకు చేరిన శ్రీరాముని అక్షింతలు ఈ అక్షింతలు బెల్లంపల్లి హనుమాన్ బస్తి ప్రజల గడప



గడపకు తీసుకెళ్లిన బీఆర్ఎస్ నాయకుడు పోలు శ్రీనివాస్ ఆయన మాట్లాడుతూ శ్రీరాముని అక్షింతలు మన బెల్లంపల్లికి అందులో మన హనుమాన్ బస్తికి రావడం హనుమాన్ బస్తి ప్రజల అదృష్టమని ఆ దేవుని దయవల్ల అందరం కలిసికట్టుగా ఉండాలని ప్రజలందరికీ మేలు జరగాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో హనుమాన్ బస్తి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాణహిత ప్రాజెక్టు పూర్తి చేసి బీడు భూములకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తాం







## - డా.పాల్వాయి హరీష్ బాబు

**కౌటాల జనవరి 4 సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని రైతు వేదికలోఈ గురువారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన సదస్సులో పాల్గొని ప్రసంగించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణహిత ప్రాజెక్టు పూర్తి చేసి తూర్పు ఆదిలాబాద్ జిల్లాలోని బీడు భూములకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తామని, ప్రభుత్వం కూడా ఈ దిశగా ఆలోచిస్తుందని తెలిపారు అలాగే మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటామని, ప్రతి సమస్య పై అసెంబ్లీలో చర్చించి, సమస్యలకు పరిష్కారం కనుగొంటామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం కౌటాల లోని మినీ స్టేడియం లో జరిగే శ్రీ జగద్గురు నరేంద్ర చార్య పాదుకా దర్శనం కు హాజరై ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు శ్రీ అమర్ సింగ్ తిలావత్, జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు వాను పటేల్, ఎమ్మార్వో శ్రీపాల్ రెడ్డి, ఎంపిడిఓ నస్రుల్లా మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులపంపిణీ

**బెల్లంపల్లి జనవరి 4 సూర్య మేజర్ న్యూస్ :**

కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపణీ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మరియు కన్నెపల్లి మండల ఎంపిపి మాధవరపు సృజననర్సింగరావు ఆధ్వర్యంలో బెల్లంపల్లి %ూ%2 ఏఎంసి. గ్రౌండ్ లో కన్నెపల్లి మరియు భీమిని మండలాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం. పేదల ప్రభుత్వమని ప్రతి కార్యక్రమం పేదల కోసమే అని వర్గాలకు 6 గాలంటీర్లు తప్పక అందిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కన్నెపల్లి మరియు భీమిని మండలాలకు చెందిన లబ్ధిదారులు సంబంధిత రెవెన్యూ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు నాయకులు



కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు

**బెల్లంపల్లి జనవరి 4 సూర్య మేజర్ న్యూస్ :**

బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలో ప్రజా పాలన గ్రామసభ, గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సభకి ముఖ్య అతిథులుగా హాజరైన, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, బెల్లంపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భావండ్ల పల్లి భరత్, ప్రభుత్వ అధికారులు ఎమ్మార్వో సుధాకర్, ఎంపీ ఓ శ్రీనివాస్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరై, ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్ట మొదటిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీల కోసం గ్రామస్తులు అందరికీ వివరిస్తూ అర్హత కలిగిన గ్రామస్తులందరూ దరఖాస్తు చేసుకోవాలని, అందరు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అందరిని కోరడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరికీ 6 గ్యారంటీల



దరఖాస్తు ఫారాలను పంచాయతీ సెక్రెటరీ అందరికీ అందించాలని దరఖాస్తులు వ్రాయడానికి గ్రామంలో చదువుకున్న వారి సహాయం తీసుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు,

# సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**బెల్లంపల్లి జనవరి 4 సూర్య మేజర్ న్యూస్ :**

పెంబి మండల కేంద్రానికి చెందిన వడ్లూరి జగన్నాథం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందగా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కి తెలియజేసారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ప్రభుత్వం తరుపున రెండు లక్షలు మంజూరు చేయించి సంబందించిన ధ్రువ పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సమస్య పై స్పందించి అండగా నిలిచిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాయకులు సల్ల స్వప్నిల్, జేబీఎం జిల్లా అధ్యక్షులు



తులాల శంకర్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్పీ జానకి షర్మిల బాధ్యతల స్వీకరణ

**నిర్మల్, జనవరి 4, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా ఎస్పీగా నూతనంగా నియామకమైన జానకి షర్మిల గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో



బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

# ఎస్పీ ప్రవీణ్ కుమార్ విశిష్ట సేవలు

**నిర్మల్, జనవరి 4, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో గురువారం బదిలీపై వెళ్తున్న ప్రవీణ్ కుమార్‌ను జిల్లా హాకీ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం అధ్యక్షులు పాకాల



రామచందర్ మాట్లాడుతూ.. జిల్లాలో శాంతి భద్రతల దృశ్య వినలేని సేవలు చేశారని పేర్కొన్నారు. ఇందులో శ్రీనివాస్, యువరాజ్, సాయినాథ్ రెడ్డి, దశరథ్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు నామిని వివరాల సేకరణ

**సోన్, జనవరి 4 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని గంజాల్ గ్రామానికి చెందిన పడాల లింగయ్య అనే రైతు అనారోగ్యం కారణంతో డిసెంబర్ 28 తేదీన మరణించడం జరిగింది. రైతు బీమా కొరకు మృతుని కుటుంబ సభ్యుల, నామిని



వివరాలను గురువారం సేకరించినట్లు ఏ ఈ ఓ రజిని తెలిపారు. ప్రతి రైతు చేసుకున్నట్లయితే కుటుంబానికి చేదోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సందు గారి లావణ్య నవీన్, ఏ ఈ ఓ రజిని,వార్డ్ మెంబర్ నాగరాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డిఐఇఓ

**తానూర్,జనవరి 04,సూర్య మేజర్ న్యూస్ :**

తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం జిల్లా మాధ్యమిక విద్య అధికారి జాదవ్ పరశురాం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. వీరితో పాటు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అపకులు ఉన్నారు